## కౌలు దారుడిపై దాడులు చేస్తున్న భుషా శ్రీనివాస్, కొండయ్యల పై పోలీసులు చర్యలు తీసుకోవాలి: జిట్టా కొమురయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– గుండాల మండలం మసాన్ పల్లి గ్రామంలో సర్వే నెంబర్. 71 కి సంబదించి భుషా శ్రీనివాస్ అతని అన్న కొండయ్య పలుసార్లు ఆక్రమంగా భూమిలోకి ప్రవేశిస్తున్నారని,అలాగే దౌర్జన్యంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని, గుండాల పోలీస్ స్టేషనులో బాధితుడు అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారి పై కేసులు నమోదుచేశారు.వైడ్ క్రైమ్ నెంబర్. 62/2023,గతంలో కూడా భుషా శ్రీనివాస్ దౌర్జన్యంగా గ్రామంలో జిట్టా కొమరయ్యను బెదిరించడంతో అతని పై కేసులు కూడా నమోదు చేశారు.వైడ్ క్రైమ్ నెం.80/2019 %ఽ% 81/2019,క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసిన తరువాత పోలీస్ అధికారులు మరల అతని మొండి తనం చూసి బుష శ్రీనివాస్ ను తహాశీల్ధార్ ఎదుట బైండ్ ఓవర్ చేసి,రిమాండ్ కు తరలించారు. అట్టి క్రిమినల్ కేసులు మాత్రం కోర్టు లో పెండింగ్ ఉన్నదని కూడా మరల భుషా శ్రీనివాస్,కొండయ్య కుటుంబ సభ్యులు కలిసి కౌలుదారుడు జిట్టా కొమరయ్య లేని సమయం చూసి, పంటను దొంగతనము చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు జిట్టా కొమురయ్య పోలీసులకు తెలియజేశారు. అలాగే బుష శ్రీనివాస్,బుష కొండయ్య పట్టా పాసుబుక్ లో సర్వే నెంబర్.71 లో ఎలాంటి భుమి లేకున్నా,తప్పుగా పట్టా పాసుబుక్ చూపిస్తూ అధికారులను,గ్రామస్థులను మభ్యపెడుతున్నారని బాధితులు తెలియజేశారు. కానీ బుష శ్రీనివాస్ కొండయ్య వారి కుటుంబ సభ్యుల పై మరల క్రిమినల్ కేసు నమోదు ఐనప్పటికిని,పోలీస్ అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలియజేశారు. దయచేసి బుష శ్రీనివాస్,కొండయ్య దౌర్జన్యాలను గ్రామంలో అరికట్టే విదంగా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోని, వారి నుంచి ప్రాణ రక్షణ కలిపించాలని బాధితుడు జిట్టా కొమురయ్య పోలీస్ అధికారులను కోరుకున్నారు.

## వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి ఆలయంలో ఉత్తరధ్వారా దర్శనోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ,మార్కెటింగ్,టెక్ష్ టైల్స్,హాండ్ లూమ్స్,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఉత్తర ద్వారం నుండి శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అర్చకులు,తుమ్మల నాగేశ్వరరావుకి,బీర్ల ఐలయ్య కి ప్రత్యక ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ ఉత్తర ద్వార దర్శనానికి వందలాదిగా భక్తులు పోటెత్తారు.

### కుల బహిష్కరణ కలకలం

## డబ్బులు చెల్లించ లేనందున సంఘ బహిష్కరణ

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత కుటుంబం...
దర్యాప్తు చేస్తున్న పోలీసు బృందం



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 23 : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పిప్రీ గ్రామంలో నరేష్ గౌడ్ అనే వ్యక్తినీ. గ్రామ అభివృద్ధి కమిటీ బహిష్కరించిందన్న వార్త కలకలం సృష్టించింది వివరాల ప్రకారం లోకేశ్వర్ మండలంలోని పిప్రి గ్రామంలో కొద్ది కాలంగా కల్లుగీత వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నరేష్ గౌడ్ కు గత రెండు నెలల కిందట రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి వద్ద ఉంటున్నాడు.

తన ఆర్థిక పరిస్థితి బాగా లేనందున గ్రామ అభివృద్ధి కమిటీకి చెల్లించవలసిన డబ్బులు సకాలంలో చెల్లించలేదని కుల పెద్దలు అతని కుటుంబాన్ని. గ్రామసభ ఏర్పాటు చేసి.గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సమావేశమై సమావేశ స్థలానికి రావాలని కబురు పంపారు కాలు చేయి విరిగి కదలలేని స్థితిలో ఉన్నందున ప్రస్తుతం రాలేనని చెప్పడంతో తాము తీసుకోబోయే చర్యలకు బాధ్యత వహిస్తానని ఒక వ్యక్తికి జామీను గా ఇవ్వాలని వారు సూచించినట్లు చెప్పారు.

తమకు ఎవరు మద్దతు లేరని నరేష్ గౌడ్ ఒప్పుకోకపోవడంతో ఆయన కుటుంబానికి సంఘ బహిష్కరణ చేసినట్లు తెలిపారు ఆయన నిర్వహించే కల్లు దుకాణంలో కల్లు కొనుగోలు చేరాదని అలాగే ఆయన భార్య నిర్వహించే కిరణ షాప్ లో సైతం ఎవరు కూడా సరుకులు తీసుకోకూడదని వారితో ఎవరు మాట్లాడకూడదని కాదని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే 50 వేల రూపాయల జరిమానాలను విధిస్తామని ప్రకటించినట్లు పేర్కొన్నారు దీంతో గ్రామంలో ఎవరు కూడా తమ దుకాణాలకు రావడం లేదని న్యాయం చేయాలంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు బాధిత కుటుంబీకులు తెలిపారు

**విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం ఎస్సై సాయికుమార్**

లోకేశ్వరం మండల్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ. పీప్రి గ్రామంలో నరేష్ గౌడ్ అనే వ్యక్తి కుటుంబాన్ని సంఘ బహిష్కరణ చేసినట్టు శుక్రవారం సాయంత్రం ఫిర్యాదు వచ్చింది విచారణ చేపట్టాం ఆ కుటుంబానికి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సంఘం బహిష్కరణ చేసింది నిజమని తెలిస్తే బాధ్యతలపై కేసులు నమోదు చేస్తాం అని తెలిపారు.





## నిరుపేదల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### ఐకెపి డి ఆర్డిఏ సీసీలు గంగాధర్ శకుంతల

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 23 : గ్రామీణ ప్రాంతాలను పేదలు నిరుపేదల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన సుకన్య సమృద్ధి యోజన తదితర పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నటువంటి నిరుపేదలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మండల్ ఐకేపీ డీఆర్డీసీసీలు ఎం గంగాధర్ శకుంతల కోరారు విరాజిత భారత్ సంకల్ప యాత్ర కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై నాలుగు చక్ర వాహనంతో ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో అమలు అవుతున్న అన్ని సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు ఈ సందర్భంగా సీసీ గంగాధర్ శకుంతల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న ప్రతి ఒక పథకం అందించాలన్న ఉద్దేశంతో ఈ విరాసిక్ భారత సంకల్ప యాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పీఎం ధన యోజన పీఎం సురక్ష బీమా యోజన పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన పీఎం సానిధి యోజన పీఎం జన ఆరోగ్య యోజన ఆయుష్మాన్ భారత్ పీఎం భారతీయ జన ఔషధ పరియోజన మహిళా సాధికారత ప్రధానమంత్రి ఉజ్వల యోజన పీఎం ముద్ర యోజన సుకన్య సమృద్ధి యోజన సరైన పౌష్టిక పౌష్టికతో దేశానికి వెలుగు పీఎం కిసాన్ బేటి బచావో బేటి పడావో పేదోంటి సొంత కళ మహిళలకు పొగ నుంచి విముక్తి ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సరైన అవగాహన లేకపోవడం వల్ల ప్రజలు సంక్షేమ పథకాలను అందు లేకపోతున్నారని అందుకోసమే మోడీ గారి ప్రచార రథం ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి పేదలకు చేర్చాలని నా ఉద్దేశంతోటి భారత్ సంకల్ప యాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు ప్రతి గ్రామంలోని నలుమూలలో ఈ పథకాలు చీరలు ఉన్న ఉద్దేశంతో మోడీ గొప్ప సంకల్పం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు స్వయం సహాయక సంఘ సభ్యులు రైతులు యువకులు గ్రామస్తులు ఆరోగ్యశాఖ అధికారులు ఏఎన్ఎం ఆశా వర్కర్లు గ్రామీణ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం వ్యవసాయం చేసే రైతులు పంటలపై వచ్చే రోగాలను పురుగులను డ్రోన్ ద్వారా ఎలా పిచికారి చేయాలి ఎంత సమయం పడుతుంది కావాల్సిన నైపుణ్యం సమయం డ్రోన్ యొక్క ఖర్చు వివరాలు ఏ విధంగా ఉపయోగించాలి అని రైతులకు అవగాహన కల్పించారు డ్రోన్ పిచికారీని లపై ఏ విధంగా వినిగించాలని రైతులకు ప్రత్యక్షంగా లైవ్ చేసి చూపించారు.

ఈ డ్రోన్ ని చూసి గ్రామీణ ప్రాంతాలలోని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# అక్రమంగా ఇసుక దోపిడి

- ఇష్టం వచ్చిన రీతిలో తవ్విస్తున్న ఇసుక పట్టించుకోని అధికార యంత్రాంగం
- అధికారుల చూపు ఇటువైపు ఎప్పుడు పడెను
- మండలంలో ఇంత జరుగుతున్న అధికారులు కన్నెత్తి చూడని మైనం
- పలు అనుమానాలను రేకెత్తిస్తున్నాయి

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 23 : నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండల్ ఆలూర్ గ్రామంలో ఇసుక అక్రమ దారులు ఇష్టం వచ్చినట్టు స్థానిక వాగులో నుండి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ య దెచ్చికంగా తవ్విస్తున్నారు స్థానికంగా ఉన్న రైతులు పలు మార్లు హెచ్చరించినప్పటికీ వారి హెచ్చరికలను బేఖాతరు చేస్తూన్నారు. వివరాల ప్రకారం ఆలూర్ గ్రామ సమీపంలో వాగు నుండి ఇసుక అక్రమార్కులు యదేచికంగా ఇసుకను ఇష్టం వచ్చిన రీతిలో రాత్రి పగలు తేడా లేకుండా వాగు నుండి ఇసుకను తీసి తమ ఇంటి ముందు డ్రపుల రూపంలో ఉంచి అధిక ధరలకు స్థానికంగా ఉన్న గ్రామాలకు పట్టణాలకు తరలిస్తున్నారు.

దీంతో ప్రభుత్వానికి భారీ మొత్తంలో ఆదానికి గండి పడే అవకాశాలు లేకపోలేదు. స్థానికంగా ఉన్న రైతులు పలుసార్లు హెచ్చరించినప్పటికీ కూడా వారి హెచ్చరికలను బేకాతారు చేస్తూ ఇష్టం వచ్చినట్టు టక్టర్ల ద్వారా తరలిస్తున్నారు అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నప్పటికీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తుందని చెప్పొచ్చు స్థానికంగా ఉన్న పోలీస్ లను కూడా లెక్కచేయకుండా వీరు ఇసుకను తరలిస్తున్నారు. గ్రామ శివారులో ఇంత జరుగుతున్నప్పటికీ స్థానిక రెవెన్యూ సిబ్బంది కానీ మైనింగ్ అధికారులు కానీ పోలీస్ శాఖ వారు కానీ ఇటువైపు వచ్చి అక్రమార్కుల టక్టర్ల విషయంలో తగిన చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలను రేకెత్తిస్తున్నాయి ఇప్పటికైనా స్థానికంగా ఉన్న అధికారులు ఇటువైపు దృష్టి సారించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడంతోపాటు ఇసుక అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.







## అన్ని వర్గాల సంక్షేమమే బీజేపీ లక్ష్యం

అర్బన్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాదు నగరం లోని అంబేత్కర్ భవన్ లో మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అర్బన్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ హాజరైనారు ఈ సందర్బంగా సూర్యనారాయణ గారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షమామే బీజేపీ లక్ష్యం అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా క్రిస్మస్ వేడుకల సందర్బంగా చీరాలని పంపిణి చేయడం జరుగుతుంది అన్నారు అందులో భాగంగా నగరం లోని క్రిస్టియన్ సోదరిమనులకు చీరాలను అందించడం జరిగింది అన్నారు సబ్కా సత్ సబ్కా వికాస్ సబ్కా ప్రయాస్ బీజేపీ నినాదం అన్నారు కేంద్రం లో మోదీ ప్రభుత్వం కుల, మతాలకు అతితంగా అభివృధి చేస్తుంది అన్నారు నగరం లో 24 సంవత్సరాలనుండి నా ట్రస్ట్ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయడం జరుగుతుంది అన్నారు అందరం కలసి కట్టుగా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం అన్నారు ఈ కార్యక్రమం లో మైనార్టీ అధికారి కృష్ణ వేణి, డేవిడ్, జోసెఫ్ క్రిస్టియన్ సోదరా, సోదరీమణులు పాల్గొన్నారు.

# నిరుపేద క్రైస్తవులకు బట్టల పంపిణీ చేసిన మంత్రి

- ప్రజలకు నాయకుడిని కాదు ఒక సేవకుడిగా పనిచేస్తా
- రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ 23 డిసెంబర్ (వాయిస్ టుడే ) హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్ లో క్రిస్టమస్ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని నిరుపేద క్రైస్తవులకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై పేద క్రైస్తవులకు బట్టలను పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజలకు నాయకుడిని కాదు ఒక సేవకుడిగా పనిచేస్తానన్నారు. అన్ని మతాలను మా ప్రభుత్వం తప్పకుండా గౌరవిస్తూందని ప్రజాస్వామ్య ప్రజాపాలన ఇనుప కంచెలను ప్రగతి భవనంలో తొలగించి ప్రజలకు వేదికగా మార్చడం అటువంటి పాలన అంశం గ్రామాల దాక రాభోతుంది.హుస్నాబాద్ ప్రజలు ఆశీర్వదిస్తే మీ సేవకునిగా బాధ్యతను తీసుకొని మంత్రిగా ప్రమాణ స్వీకారం చెసి ఇవాళ 23 తారీకు 16 రోజులైంది. హుస్నాబాద్ లో మోడల్ స్కూల్లో సమస్యకు వెంటనే స్పందించా, ప్రియాంక గాంధీ మెడికల్ కళశాల ఏర్పాటు మరియు ఆర్టిఏ కార్యాలయంలో యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ అందించే విదంగా ట్రాక్ ఇతరత్రా అవసరాల కోసం భవనానికి స్థలాలను అన్వేషణ బాధ్యతను వెంటనే, ఆర్డిఓ, కలెక్టర్ కు అందించాము. ప్రభుత్వం రాగానే మహాలక్ష్మి పేరు మీదుగా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యాన్ని అందించాం. గౌరవెల్లి డిస్ట్రిబ్యూషన్ కెనాల్ సమస్య తప్పకుండా పరిష్కారిస్తా.ప్రజల అభిప్రాయం ప్రకారం అనేక అంశాల్లో బాధ్యత ఉంది కష్టపడి పని చేసే విధానంతో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూనే నియోజకవర్గాని కి సేవకుడిలా పనిచేస్తా. క్రైస్తవులకు సంబందించి సమస్యలు, ఇబ్బందులు, హక్కులు విషయాలలో ఎవరికి ఎలాంటి భంగం కలగకుండా ఒక ప్రతినిధిగా ప్రశంస పోందే విధంగా పాలన కొనసాగిస్తా.

క్రైస్తవులకు కమ్యునిటీ హాల్ కు సంబందించి స్థల సేకరణ చెయ్యాలని ఆర్డిఓకి సూచించారు.

మా ప్రతినిధులు నియోజకవర్గంలో ఎల్లప్పుడూ అందుబాటులో నే ఉంటారు. ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడమే మాకున్న బాధ్యత. రాజకీయ హెూదా అనేది ప్రజలకు సెవచెసే విధంగా నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చుదిద్దుతా.. అందరికీ క్రీస్టమస్ శుభాకాంక్షలు మీ ప్రేమకు ధన్యవాదాలు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా నిరుపేద క్రైస్తవులకు బట్టల పంపిణీ కార్యక్రమం మంత్రి చేతుల మీదుగా జరుపుతున్నాం.

ఈసమావేశంలో క్రైస్తవ మతాది పెద్దలు, ఆర్డీఓ బెన్ షాలం, జెడ్పీటీసీలు, ఎంపిపిలు, ఇతర ప్రజాప్రతినిధులు, అదికారులు తదితరులు పాల్గొన్నారు.